

వెల్దుర్తి: రామంతాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



శివ్వంపేట: సీత్యతండాలో ప్రచారం చేస్తున్న మండల బీఆర్‌ఎస్ నాయకులు

# మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ సర్కారే

- మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్ ధీమా
- బీఆర్‌ఎస్ ప్రచారానికి సబ్బండ వర్గాలనుంచి భారీ స్పందన



నర్సాపూర్ మున్సిపల్ ఒకటో వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్

నర్సాపూర్/వెల్దుర్తి/శివ్వంపేట, నవంబర్22: తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తరుపున నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తున్నదని ఆయన అన్నారు. బుధవారం అశోక్‌గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తరుపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను పట్టణ వాసులకు వివరిస్తున్నామని, ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా భారీ స్పందన వస్తుందని, ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిలా పనిచేయాలన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

☛ నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి విజయం కోసం వెల్దుర్తి, మాసాయిపేట మండలాల పరిధిలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించి, మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. మాసాయిపేట మండల పరిధిలోని రామంతాపూర్‌లో నాయకులు సిద్ధిరాంలు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

☛ తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని శివ్వంపేట మండల బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. బుధవారం శివ్వంపేట మండలంలోని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో తాళ్లపల్లితండా, నానుతండా, సీత్యతండా, బిక్యతండా, గేమ్సింగ్‌తండా, తుక్యతండాలలో మండల నాయకులు, సర్పంచులతో కలిసి నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ హరికృష్ణ, జడ్పీ కోఆప్షన్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్యామాధవరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సర్పంచులు సుమలత, చెన్నానాయక్, సోనీ, ఎంపీటీసీలు సత్తిరెడ్డి, నర్సింహారెడ్డి, గోవింద్‌నాయక్, సీనియర్ నాయకులు మచ్చ్రి మహేందర్‌రెడ్డి, కిషన్‌నాయక్,భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.



శివ్వంపేట: గేమ్సింగ్‌తండాలో కూలీలకు కారుగుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## కట్టుదిట్టంగా ఎన్నికల కోడ్ అమలు

- ప్రత్యేక నిఘా: ఎస్పీ రోహిణిప్రియదర్శిని

మెదక్ అర్బన్, నవంబర్ 22: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారని జిల్లా ఎస్పీ రోహిణిప్రియదర్శిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.2,53,91,698 నగదును స్వాధీనం చేసుకున్నామని, 1119 బైండోవర్ కేసులు, 1645 మంది బైండోవర్ వ్యక్తులు, 169 లిక్కర్‌కేసులు, 3274.49 లీటర్ల మద్యం, రెండు రాజకీయ కేసులు, 31 ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కేసులు నమోదైనట్లు ఆమె వెల్లడించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ఆధారాలు లేని నగదు, మద్యంపై, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

మెదక్ అర్బన్,నవంబర్ 22: డిసెంబర్ 9వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేలా న్యాయవాదులు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద పేర్కొన్నారు. బుధవారం 'మోటార్ వెహికల్ ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సిల్స్' సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ సదావకాశాన్ని ప్రజలు, కక్షిదారులు వినియోగించుకొని, రాజీ చేసుకోదల్చిన కేసులను రాజీ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సినియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై తనిఖీలు

రామాయంపేట, నవంబర్ 22: రామాయంపేట పట్టణ శివారులోని జాతీయ రహదారి దామరచెర్వు చెక్‌పోస్టు వద్ద రామాయంపేట ఎస్సై.రంజిత్ నేతృత్వంలో వాహనాల తనిఖీ చేపట్టారు. మంగళవారం అర్ధరాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో జాతీయ రహదారిపై ఉన్న చెక్‌పోస్టు వద్ద సిబ్బందితో కలిసి బుధవారం తెల్లారే వరకు తనిఖీలు చేపట్టారు. వాహనదారులు తమ వద్ద రూ.50వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకువెళ్తే తగిన పత్రాలు ఉండాలని, లేకపోతే డబ్బులు సీజ్ చేస్తామని ఎస్సై వెల్లడించారు.

## ఆవంచలో ఉచిత వైద్య శిబిరం

నర్సాపూర్, నవంబర్22: మండలంలోని ఆవంచ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జాతీయ ఫార్మసీ వారోత్సవంలో భాగంగా 'విష్ణు ఫార్మసీ కళాశాల, సెంటినియల్ హెల్త్ కేర్ సెంటర్' (బీవీఆర్‌ఐటీ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ ప్రభుత్వ దావాఖాన సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మందికిపైగా గ్రామస్తులకు ఉచితంగా బీపీ, షుగర్, బ్లడ్‌గ్రూప్, బీఎంఐ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా.రాజశేఖర్, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ గాయత్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందజేత

శివ్వంపేట, నవంబర్ 22: శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి గోశాలకు బుధవారం ఉపాధ్యాయులు పశుగ్రాసం అందజేశారని గోశాల నిర్వాహకుడు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తెలిపారు. గోమాతలపై ప్రేమతో ప్రతి ఏడాది మల్లుపల్లి ఉపాధ్యాయుడు పి.మధుసుదన్‌రావు, దొంతి ఉపాధ్యాయుడు ఎస్.సూర్యరావు పశుగ్రాసం అందజేశారు. గోమాతల కమిటీ తరుపున దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




చిలిపిచెడ్: ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎన్నికల నోడల్ అధికారి బ్రహ్మాజీ

## 30న ఓటు హక్కు వినియోగించుకోవాలి

చిలిపిచెడ్, నవంబర్ 22: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును ఈ నెల 30న సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల నోడల్ అధికారి బ్రహ్మాజీ సూచించారు. బుధవారం చిలిపిచెడ్‌లో ఓటు హక్కుపై నర్సాపూర్ సీడీపీవో హేమభార్గవితో కలిసి అవగాహన కల్పించారు. అనంతరం బ్రహ్మాజీ మాట్లాడుతూ.. ఓటు హక్కును అమ్ముకోకుండా, ఎలాంటి బహుమతులు తీసుకోకుండా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఓటు ప్రాముఖ్యతను వివరించి, ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశిప్రభ, మండల ఐసీడీసీ సూపర్‌వైజర్ సంతోషిమాత, ఏపీఎం ప్రేమలత, ఆయా గ్రామాల కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



నర్సాపూర్: గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్రామ్‌రెడ్డి

నర్సాపూర్, నవంబర్ 22: కాంగ్రెస్ సరైన గౌరవం లేదని, బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్రామ్‌రెడ్డి సమక్షంలో బుధవారం మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట్ మండలం రామంతాపూర్‌తండా సర్పంచ్ గోపీనాయక్, హకీంపేట్ సర్పంచ్ విఠల్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సాయిరెడ్డి కొద్ది రోజుల క్రితం రేవంత్‌రెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సరైన గౌరవం లేదని, అక్కడ ఉండలేమని తిరిగి నర్సాపూర్ పట్టణంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని, కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు మర్చిపోరని, మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీకే పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాసాయిపేట బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, బీఆర్‌ఎస్ నాయకుడు నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.